# నేను విన్న ఆకాశవాణి (నాటికా) కార్యక్రమాలు

రచన :- శ్రీ రోహిణి

అనివార్య కారణాలవల్ల గడచిన రెండు సంచికలలో ఈ శీర్షిక ప్రచురించలేక పోయినందుకు పాఠకులు మన్నిస్తారని ఆశిస్తున్నాను.

నవంబరు 4 రాత్రి 9-15 కు కొడవటిగంటి కుటుంబరావుగారి కథకు శ్రీ సంధూరు సుబ్బారావు నాటకీకరణ "నవగ్రహాలు" విజయవాడ కేంద్రం నుంచి వినిపించారు. ఆకాశవాణి నిలయ విద్వాంసులు పాల్గొన్నారు. పాత్రధారులంతా బాగా నటించారు. ఇదే రోజున మధ్యాహ్నం స్త్రీల కార్యక్రమంలో "నిత్య కళ్యాణం" శీర్షిక బాగుంది. ఇందు తమిళ మార్వారు గుజరాతీ ఆంగ్లవనితలు తమ ప్రాంతాల నున్న వివాహాచారాలను తెలుగులో వివరించటమూ ఆయా పెండ్లిళ్లలో చేసే ఒక తప్పనిసరి పిండివంట ఎలా చేయాలో చెప్పటమూ ఒక ప్రత్యేకత.

నవంబరు 12 మధ్యాహ్నం 3 గంటల నుండీ కవిసామ్రాట్ విశ్వనాధ సత్యనారాయణ రచన 'రంగాజమ్మ కనకాభిషేకం' విజయవాడ కేంద్రంలో తయారై హైదరాబాద్ కేంద్రంవారు ప్రసారం చేసారు. శ్రీయుతులు బందా, కందుకూరి చిరంజీవిరావు వగైరా ప్రభృతులు పాల్గొన్న ఈ నాటిక వినముచ్చటగా ఉంది.

నవంబరు 15 రాత్రి 8 గంటలకు "ఇల్లు కూలింది" శ్రీ అంగర సుబ్బారావు రచన విజయవాడ కేంద్రం నుంచి వెలువడింది. ఈ నాటికలో నీలవేణీ ఆమె తాలూకు వలయమూ అనవసరం అని తోస్తుంది. చిన్న నాటికకు తగ్గవేగంలేదు. "ఆఫీసులో ఒకరోజు" అనే పేరుతో ఈ నాటిక మరింత బాగుండేది.

నవంబరు 18 రాత్రి 9-15 కు కపిల చిన వెంకటరావుగారి రచన "పండుగ ఇనాము" విజయవాడ కేంద్రం నుంచి ప్రసారమైంది. తెచ్చిపెట్టుకున్న గొంతుకలు అసంభవ సంఘటనలు అటుకుల పాత్రలు గల ఈ నాటిక చెవికి మనసుకు కూడా ఇంపుగా లేదు.

నవంబరు 19 రాత్రి 9-45 కు శ్రీ విశ్వనాధ వారి రచన "వీరేశలింగయుగం" నాటకోత్సవం "హైదరాబాద్ కేంద్రం నుంచి ప్రసారమైంది. కర్ణకఠోరంగా ఉన్న ఏమి పాత్రధారి పద్యాలు వినకపోతే నాటిక బాగున్నట్టే!

నవంబరు 20 రాత్రి స్వర్గీయ చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగారి నవల "రామచంద్ర విజయం" ఆధారంగా శ్రీ కొండముదివారి రేడియో నాటకీకరణ చాలా బాగుంది. చాలా పాత్రలూ పాత్రధారులూ కూడా ఉన్న ఈ నాటికలో శ్రీ బందావారు నాలుగు పాత్రలు నిర్వహించారు. వీరైతే ఈ పాత్రలు నాలుగూ కూడా నాణ్యంగానే నిర్వహించారు కానీ ఇది ఒక పెద్ద ఆనవాయితీగా పరిణమించే అవకాశం ఉన్నందున ఇలాటివి పిరుగా ప్రోత్సహించడం అంతగా మంచిదికాదు.

నవంబరు 21 రాత్రి కూచిమంచి కుటుంబరావుగారు నిర్వహించిన ఉభయకుశలోపరి కార్యక్రమం హుందాగా ఉంది.

నవంబరు 22 రాత్రి 8 గంటలకు హైదరాబాద్ కేంద్రం నుంచి "రాముని బుద్ధిమంతనం" అట్లూరి రామారావుగారి అనువాదం స్థానం నరసింహారావుగారి నిర్వహణలో వినిపించారు. నాటికకు టెంపో రాలేదు

నవంబరు 24 రాత్రి 9-30 కు శ్రీ పడిద కామేశ్వరరావు రచన "ఆడంబరాలు" వినిపించారు. ఎనౌన్సు మెంటులో నాటిక అని చెప్పాడు కనుక కాబోలు అనుకోవాలి.

నవంబరు 25 రాత్రి హైదరాబాద్ కేంద్రం నుంచి "ఫలించని ఘటన" శ్రీ ముద్దంశెట్టి హనుమంతరావు రచన వినిపించారు. శ్రీ స్థానంవారు నిర్వహించడమే కాక తండ్రిపాత్ర నిర్వహించారు కూడా. ఆ పాత్రకు లెక్చరు లాంటి సంభాషణ నాటకీయతనూ సహజత్వాన్నీ కూడా చంపేసింది

నవంబరు 26 మధ్యాహ్నం శ్రీ పువ్వాడ శేషగిరిరావు రచన పృథ్వీపుత్రి తిరిగి వినిపించారు. ఆ రాత్రి 9-45 కు శ్రీ విశ్వనాధవారి "భావకవిత్వ యుగం" వినిపించారు. సంగీతం పాటలోని మాటలను సరిగా వినిపించనే లేదు.

నవంబరు 29 రాత్రి 8 గంటలకు మద్రాసు కేంద్రం నుంచి "ఎదురుచూడని వరుడు" రావి కొండలరావుగారి నాటిక వినిపించారు. నాటిక తమాషాగా ఉంది. అంతకంటె తమాషాగా ఉన్నది బావపాత్ర. పే కేట్, వఖ వగైరా ప్రభృతులు పాల్గొన్న ఈ నాటిక వినటానికి బాగానే ఉన్నది

డిసెంబరు 1 రాత్రి హైదరాబాద్ కేంద్రం నుంచి "పిల్లలకేకాదు చదువు" అనే రూపకమూ "[illegible]కాసులవాడు" అనే


## శ్రీ యోగాశ్రమము వాల్తేరు

డాక్టర్లకు సాధ్యముగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు, చికిత్స చేయబడును. కుష్టు, బొల్లి, క్షయ, పిచ్చి వ్యాధిగ్రస్తులు, సంతానము లేనివారు, నపుంసకులు జీవితానందము కొరకు శ్రీ యోగిగారితో సంప్రదించుడు.

వివరములు కోరువారు 12 అణాలు పంపిన ఆశ్రమ నివేదిక పంపబడును.

Source: Press Academy Website, Chukkani, Dec 1961

Disclaimer: This topic/article/write-up has been posted here to increase the availability of some rare, forgotten and precious material for appreciation by a wider audience and with no intention what so ever of copy right violation. Request for removal of any copyrighted material, by the owner, will be promptly complied with.

Maganti Vamsi Mohan
http://www.maganti.org/